ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బన్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, డిసెంబర్ 31, 2025 పేజీలు: 8




# మందు బాబులపై పోలీసుల కన్ను

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30. (ప్రజాజ్యోతి)**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాం గం అప్రమత్తమైంది. రెండు రోజుల నుంచే తనిఖీలను ముమ్మరంగా చేపట్టిన పోలీసులు ఈ నెల 31 రోజు రాత్రి మొదలు తెల్లవారుజా ము వరకు నిరంతర పర్యవేక్షణ చేయనున్నా రు. ప్రధానంగా యువత మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ఇతర వా హనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవహారం శృతి మించితే కేసు నమోదుచేసేందుకు పోలీసులు నిర్ణయించారు. నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో కొందరు యువకులు మద్యంతో పాటు గంజాయి, డ్రగ్స్ తీసుకొని అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉండటంతో దీన్ని అడ్డుకునేందుకు పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నారు.

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం పార్టీలు, డీజేలు నిషేధం..**

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుక ల సందర్భంగా ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో..




- -మద్యం మత్తులో వాహనం నడిపితే కేసు, జైలు
- -జిల్లా అంతటా ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్‌లు
- -రెండు రోజుల నుంచే ముమ్మరంగా.. నేడు మరింత
- -నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా చర్యలు

-మిగతా 2లో..

# ఫర్టిలైజర్ షాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30. (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని మౌనిక ఫర్టిలైజర్ షాప్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లోని ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.

-మిగతా 2లో..

నిజామాబాద్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

# బదిలీ



2లో

జిల్లా కేంద్రంలో ఆ ప్రైవేట్ స్కూల్లో పర్మిషన్ లేకుండా

# తరగతి గదులు

- పిల్లల వద్ద లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం అన్నీ తెలిసి కూడా పాఠశాలలోని కార్యక్రమాలకు హాజరై రిబ్బన్ కట్ చేస్తున్న విద్యాధికారులు
- మామూళ్ల మత్తులో విద్యాధికారులు..?
- సమాచార హక్కు చట్టానికి వినిపించుకున్న స్పందించిన అధికారులు
- ఇప్పటికైనా స్పందిస్తారా

2



# మందు బాబులపై పోలీసుల కన్ను

మద్యంతో పార్టీలు చేసుకోవడాన్ని, డీజేల వినియోగంపైనా పోలీసులు నిషేధం విధించారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూ తప్పటడగులు వేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా కూడా గుర్తించి అదుపులోకి తీసుకునేలా పోలీసులు ఏర్పాట్లు చేశారు. 31న జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో తనిఖీలు నిర్వహించేలా పోలీసులు ప్రణాళిక రూపొందించారు. . నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలే తప్ప రోడ్లపైకి వచ్చి న్యూసెన్స్ చేయవద్దని, దీన్ని అతిక్రమిస్తే కేసులు నమోదుచేసి చట్టపర చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు. కొంతమంది యువకులు ద్విచక్రవాహనాల సైలెన్సర్లు మార్చడం, లేదా తొలగించి రోడ్లపై తిరుగుతున్న విషయాన్ని పోలీసులు గమనించిన వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30 నుంచే 31వ తేదీ, జనవరి 1వ తేదీ తెల్లవారుజాము వరకు తనిఖీలు, నిఘా మరింత పెంచనున్నారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆపరేషన్ చబూత్రా

జిల్లాలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆపరేషన్ చబూత్రా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. రద్దీ, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రహదారులపై హంగామ చేయవద్దని, బహిరంగ ప్రదేశాల్లో పార్టీలు, మద్యం సేవించడం, డీజే కార్యక్రమానికి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనం పట్టుబడితే సీజ్ చేసి రూ.10వేల జరిమానా, ఆరునెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్‌లు..

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా పోలీసశాఖ పలు సూచనలు జారీ చేసింది. మద్యం తాగి న వ్యక్తులు ఇంటికే పరిమితమై, వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వాహనాలతో రోడ్లపైకి వచ్చి డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశా రు. సమస్యాత్మక, రద్దీ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. రెండేళ్లుగా డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. డ్రగ్స్ సరఫరాదారులతో పాటు వినియోగదారుల జాబితాను సిద్ధం చేశారు. ఆకతాయిలు ప్రజలకు ఆటంకాలు కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని పోలీసు అధికారులు స్పష్టంగా ఆదేశాలు జారీచేశారు.

# ఫర్టిలైజర్ షాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, తహసిల్దార్ రేణుక, ఏఈఓ రాజలింగం, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఆ ప్రైవేట్ స్కూల్లో పర్మిషన్ లేకుండా

# తరగతి గదులు

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో అనుమతి లేకున్నా 9, తరగతి విద్యాబోధన జరుగుతున్న విషయం అధికారులకు తెలిసినదే అయినా కానీ అధికారులు మరి చూసి చూడనట్లు అటువైపు కన్నెత్తి చూడటం లేదు మరియు పిల్లలు తొమ్మిది తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలియకుండా మోసం చేస్తున్నారు. ఈ యొక్క పాఠశాల ను డిఈఓ కు తెలిసినా కూడా పట్టించుకోవడం లేదంటూ ప్రచారం మరియు 9వ తరగతి చదువుకున్న విద్యార్థులకు వారికి సర్టిఫికెట్లలో ఎంతగానో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పాలనధికారి స్పందిస్తారని ఆశిస్తున్నారు.

## నిజామాబాద్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

# బదిలీ

**ఇందల్వాయి, డిసెంబర్ 30,( ప్రజా జ్యోతి న్యూస్):**
వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనను జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ ( మల్కాజ్గిరి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్స్) గా నియమించారు ఇకనుండి నిజామాబాద్ కలెక్టర్ గా 2017 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి ప్రస్తుతం నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి రానున్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన మహిళ..

కామారెడ్డి, డిసెంబర్ 30: సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కి అనేక మంది మోసపూతూనే ఉన్నారు. ఎక్కవ డబ్బులు వస్తాయని ఆశపడి సైబర్ కేటుగాళ్ల మాయమాటలు నమ్మి పెద్ద మొత్తంలో డబ్బులు పోగోట్టుకున్న వారు ఎందరో. అవతలి నుంచి డబ్బులు రాకపోగా.. తామ డబ్బులు కూడా పోగొట్టుకుని విలవిలలాడుతున్నారు. చివరికి మోసపోయామని గుర్తించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు బాధితులు. తాజాగా కామారెడ్డికి చెందిన ఓ మహిళ సైబర్ మోసాన బారిన పడింది. ఓ యాప్‌నునమ్మి.. డబ్బులు వస్తాయని అత్యాశకపోయి ఉన్న డబ్బులను పోగొట్టుకుంది. వివరాల్లోకి వెళితే...
జిల్లాలోని దోమకొండ మండల కేంద్రానికి చెందిన మహిళ ఓ యాప్‌ను నమ్మింది. అందులో విడతల వారీగా డబ్బులు జమ చేసింది. గత మూడు నెలలుగా యాప్‌లో టాస్క్ చేస్తూ వారు కోరిన విధంగా డబ్బులు పంపింది. తాను పెట్టుబడిన పెట్టిన డబ్బులు కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు జమ అయినట్లు ఆ యాప్‌లో సైబర్ మోసగాళ్లు మహిళకు చూపించారు. దీంతో అదంతా నిజమే అని నమ్మి మరికాస్త డబ్బులను జమ చేసింది.
చివరకు యాప్‌లో ఉన్న డబ్బులను డ్రా చేయాలని చూసింది. కానీ డబ్బులు డ్రా అవ్వలేదు. దీంతో తాను మోసపోయినట్లు మహిళ గ్రహించింది. దాదాపు రూ.1.68 లక్షలను బాధితురాలు మోసపోయింది. ఈ వ్యవహారంపై స్థానిక పోలీసులను ఆశ్రయించి తాను ఏ విధంగా మోసపోయిందనే విషయాన్ని బాధితురాలు తెలియజేసింది. కేసు నమోదు చేసిన దోమకొండ పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.



# సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం

**ఆర్మూర్,డిసెంబర్30(ప్రజాజ్యోతి)**
ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామ లో నూతనంగా గెలపొందిన సర్పంచ్ అప్పాలా గణేష్, ఉప సర్పంచ్ దార్ల సుశీన్,లను గ్రామ పంచాయతి లో వారిని మాల ఉద్యోగులు టీచర్ ఎస్ మోహన్, జి పి ఓ డి మోహన్,ల తో పాటు గోలి పురుషోత్తం, పతని రాము, ధార్ల టైటస్, గోలి దిలీప్, అభిషేక్,లు కలసి సన్మానం చేసారు.అనంతరం ఎస్సి కాలనిలో నెలకొన్న కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసికెళ్లరు.



# ఇస్రోజీవాడి మత్తడి వద్ద వాహనదారుల ఇబ్బందులకు చెక్

**గెలిచిన 10 రోజుల్లోనే హామీ నెరవేర్చిన గ్రామ పాలకవర్గం**

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ పరిధిలోని మత్తడి వద్ద వాహనదారులు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన గ్రామపంచాయతీ పాలకవర్గం తక్షణమే స్పందించి మరోసారి మత్తడి రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో ప్రజలు భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ పనులు చేపట్టారు ఎన్నికల్లో గెలుపొందిన 10 రోజుల్లోనే గ్రామ సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా పనులు చేయించడం పాలకవర్గం చిత్తశుద్ధికి నిదర్శనమని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు ముఖ్యంగా మత్తడి వద్ద రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం వల్ల వాహందారులకు హర్షం వ్య క్తం చేస్తుంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మల్లీ మనవ షేక్ అజీత్ మోహన్ రావు సంతోష్ లక్ష్మి బాలమణి సాయవ్వ నవీన్ ప్రణీత్ తదితరులు గ్రామ అభివృద్ధి దే యంగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు



సందర్భంగా గ్రామంలో మౌలిక వసతులు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలంగాణ తిరుమల తిరుపతి దర్శించుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి





**బాన్సువాడ/బీర్కూర్ ఆర్సి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బాన్సువాడ నియోజకవర్గం, బీర్కూర్ మండల శివారులోని ప్రసిద్ధ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది.తెల్లవారుజామున మూడు గంటల నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారి దర్శనం చేసుకొని పులకించిపోయారు.వైకుంఠ ఏకాదశి విశేషతను ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణం అంతా భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. దర్శనార్థుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు తాగునీరు, క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు తదితర అన్ని సౌకర్యాలను సమర్థవంతంగా ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శనాలు సజావుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ “భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకున్నాం” అని తెలిపారు.

వైకుంఠ ముక్కోటి ఏకాదశి రోజున శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగి స్వర్గ దర్శనం ప్రాప్తిస్తుందనే ప్రగాఢ నమ్మకం భక్తుల్లో ఉంది. ఈ విశ్వాసంతోనే వేలాది మంది భక్తులు ఈ పర్వదినాన ఆలయానికి తరలివచ్చినట్లు తెలిపారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 30**

బీబీపేట మండల కేంద్రంలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను నిర్వహించారు. మంగళవారం రోజున ఉదయం ఐదు గంటల నుండి శ్రీ వేణుగోపాల స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడం జరిగింది. ఇట్టి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున 5 గంటల నుంచి భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి బార్లు తీరారు. ఈ సందర్భంగా ఆలయంలో ని శ్రీ వేణుగోపాల స్వామివారిని శోభయమానంగా అలంకరించారు. మహిళా భక్తులు శ్రీనివాస అష్టోత్తర శతనామావళి పఠించడం జరిగింది. భక్తులు ఉత్తర ద్వారం దర్శనం ద్వారా శ్రీ వేణుగోపాల స్వామి వారి దర్శనం చేసుకుని పులకించిపోయారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బాగా గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి భక్తులు మొక్కిన మొక్కులు తీర్చుతాడని ఇక్కడి భక్తుల నమ్మకం అని తెలిపారు. ఇట్టి వేణుగోపాలస్వామి కొలిసిన వారికి కొడుకులను అడిగిన వారికి ఆడబిడ్డలను ఇస్తారని ఇక్కడ భక్తుల నమ్మకం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాగా గౌడ్, సెక్రటరీ ఎంబరి స్వామి, కోశాధికారి దోమల మహంకాళి, ముఖ్య సలహాదారులు దేవునిపల్లి నర్సయ్య మరియు గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# రబీ పంటకు నీళ్లు విడుదల

**– రైతు బాగుంటేనే ఊరు బాగుంటుంది**
**– అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**



**భిక్కనూరు, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామ పెద్ద చెరువు నుండి రబి పంట కోసం నీటిని విడుదల చేయడం జరిగింది. రైతు సంక్షేమమే గ్రామ సంక్షేమంగా భావిస్తూ, రైతు అభివృద్ధి తోనే గ్రామ అభివృద్ధి సాధ్యపడుతుందని, గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడుతానని గ్రామ సర్పంచి వాణి వాసుయాదవ్ ఈ సందర్భంగా తెలిపాడు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సూర్య ప్రకాష్ గౌడ్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**భిక్కనూరు, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం ఇస్సన్న పల్లి గ్రామానికి చెందిన గుడిసె పెంటమ్మ%ఎ/శ్రీ% గుడిసె చిన్న యాదగిరి కి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేతుల మీదుగా 20వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేకల రాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యాద గౌడ్, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 30**

బీబీపేట మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి మహిళా మండలి కేంద్రంలో మరుగుదొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మహిళా మండలి సభ్యులు సిరిగాధ స్వామిని అడగగా వెంటనే స్పందించి తన సొంత నిధులతో మరుగుదొడ్లను నిర్మిస్తానని తెలిపి మంగళవారం రోజున భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం సిరిగాధ స్వామిని, సర్పంచ్ నాగరాజు ను మహిళా సంఘ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామగళ్ళ నాగరాజ్, ఉప సర్పంచ్ లక్ష్మి మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, మహిళ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్







**గాంధారి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులు మరింత వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. మంగళవారం గాంధారి మండలంలోని వండ్రికల్ గ్రామంలో ఆయన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ గృహ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, మొరం, ఇటుకలు వంటి నిర్మాణ సామగ్రి ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయి. అందువల్ల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశిస్తా" అని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణాలు దశలవారీగా పూర్తవుతున్నాయి. ఈ విషయం పర్యవేక్షించడంలో అధికారి చర్యలు మరింత పెంచాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సమయానికి అన్ని గృహాలు పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. వండ్రికల్ గ్రామంలో మొత్తం 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. అందులో ప్రస్తుతం 2 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో, 1 ఇల్లు రూఫ్ లెవెల్‌లో, 4 ఇళ్లు స్లాబ్ లెవెల్ వరకు నిర్మించబడినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో పీడీ విజయపాల్ రెడ్డి, డీఆర్‌డీఓ సురేందర్, ఎంఆర్ఓ రేణుక చౌహాన్, ఎంపీడీఓ రాజేశ్వర్, మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ డీఈఈ, ఏఈలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశ ఉత్తమ ఉపాధ్యాయురాలు రేణుక



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 30**

బీబీపేట మండల వాసి అయిన బట్టుపల్లి రేణుక కు దక్షిణ భారతదేశ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయ్యారు. బట్టుపల్లి రేణుక ప్రస్తుతం ఇసాయిపేట్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న బట్టుపల్లి రేణుక దక్షిణ భారత దేశ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయానంద సరస్వతి తెలిపారు. ఇట్టి పురస్కారం జనవరి 3న విజయవాడలో జరిగే కార్యక్రమంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవార్డును ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి అవార్డు ఎన్నికైనందుకు జిల్లా విద్యాధికారులు, పాఠశాల యాజమాన్యం మరియు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు వర్షం వ్యక్తం చేశారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు


## –ముగ్గురిని రిమాండ్ కు తరలింపు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్30(ప్రజాజ్యోతి):**

పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై భార్గవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలో మెట్లకుంట తండా గ్రామపంచాయితీ కు చెందిన గ్రామ ఉప సర్పంచ్ ను ఎన్నుకునే సమయంలో పోలింగ్ బూత్ వద్ద గొడవ జరగడంతో,సంఘటన స్థలానికి వెళ్లిన పోలీస్ సిబ్బందిపై మహాదేవుని గడ్డ తండాకు చెందిన కొందరు వ్యక్తులు సిబ్బంది విధి నిర్వహణకు ఆటంకం కలిగించి,పోలీసులపై దాడి చెయ్యడంతో ఈ నెల 14వ తేదీన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. పోలిసుల విధులకు కలిగించిన రామావత్ సురేష్,రామావత్ శ్రీనివాస్,రామావత్ రోహిత్ లను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఉద్యోగుల విధులకు ఆటంకం కల్పిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.



# షబ్బీర్ అలీనీ కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 30**

బీబీపేట్ మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ %డ% మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ నీ అతిథి గృహంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం నాయకులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ బిబిపేట మండల యేగ క్షేమల గురించి అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పని చేస్తే రేపటి రోజు మంచి గుర్తింపు ఉంటుందని గ్రామంలో పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కష్టపడాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, గ్రామ ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, సీనియర్ నాయకులు భూమా గౌడ్, మహమ్మద్ అసిఫ్, అంకన్న గారి నాగరాజు గౌడ్, శ్యాగ శ్రీకాంత్, పరుకల రవి, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వండ్రికల్ గ్రామంలో పర్యటన

## అభివృద్ధి పనులను పరిశీలన

**గాంధారి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం వండ్రికల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో కలెక్టర్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన గ్రామ పంచాయతీ భవనం వంటి విభిన్న ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో శానిటేషన్ పనులను మెరుగుపర్చాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు ఇచ్చారు. అనంతరం, వండ్రికల్ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. పర్యటనలో డీపీఓ మురళి, డిఆర్డిఓ పిడి సురేందర్, పీడీ హౌసింగ్ సుభాష్, డి ఎల్ పి ఓ ఎల్లారెడ్డి సురేందర్, తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీవో లక్ష్మీ నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దామోదర్, గ్రామ పంచాయతీ సర్పంచ్ చెలిమెల చందన రాజిరెడ్డి, పాలకవర్గం ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





# మానసికంగా దృఢంగా ఉండాలి

**ఎక్సైజ్ విక్రమ్ కుమార్**
**జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ**





**రామారెడ్డి డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

యువత మత్తు పదార్థాలను వీడాలి బంగారు భవిష్యత్తును కోల్పోవద్దు ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ రామారెడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో మంగళవారం మానసిక సమస్యలు, పరీక్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదక ద్రవ్యాల నిరోధకంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వనిత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మానసిక వైద్యాధికారి డా రమణ, ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లా మానసిక వైద్యాధికారి డా రమణ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. టీనేజీ వయస్సులో విద్యార్థులు ఎదుర్కొనే అవరోధాలను వివరించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షా కాలంలో ప్రిపేర్ అవ్వాలని, మానసికంగా ఎటువంటి ఒత్తిడిని పెట్టుకోవద్దని తెలిపారు. మొబైల్ వ్యసనానికి దూరంగా ఉండాలని సూచించారు. ఎటువంటి మానసిక సమస్యలు తలెత్తినా తమను సంప్రదించాలని తెలిపారు.

**ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ మాట్లాడుతూ..!**

విద్యార్థులు ముఖ్యంగా టీనేజీ వయసున్న పిల్లలు మత్తుపదార్థాలకు లోనయ్యి, విలువైన జీవితాలను వృధా చేసుకుంటున్నారని, తమ ఇళ్లలో,కుటుంబసభ్యులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలపాలని వివరించారు. రామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో డ్రగ్స్ కు బానిసైన వ్యక్తులను ఇదివరకే పట్టుకొని, తీవ్రంగా మందలించి, కౌన్సిలింగ్ అందించినట్లు విద్యార్థులకు తెలిపారు. కుటుంబాన్ని, సమాజాన్ని కాపాడాల్సిందే యువత అని అందులో మీరు కూడా భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు తెలిపారు. మాదక ద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారుకార్యక్రమంలి ఈమెడికల్ ఆఫీసర్ డా.సురేష్, సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, ఉపాధ్యాయులు పద్మ,గంగలక్ష్మి,రజిత,అరుణ, 200 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి





**-ఆర్డీవో పార్థసింహారెడ్డి**

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్30(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి వైద్య ఆరోగ్య సిబ్బందిని సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసారు.ఈ సందర్బంగా అటెండెన్స్,ఓపి రిజిస్టర్లను తనిఖీ చేశారు.డాక్టర్లు, వైద్య సిబ్బంది రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు.ఆర్డీవో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు స్టాఫ్ నర్సుకు గాను ఒక్కరే ఉండడంతో సిబ్బంది కొరత ఉందని వైద్యాధికారి సృజన్ ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు.దింతో సిబ్బంది కొరతపై ఒక నివేదికను సమర్పిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషిచేస్తానన్నారు.అనంతరంమండల కేంద్రంలోని గ్రోమోర్ పెర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి యూరియా, ఇతర ఎరువుల స్టాక్ లభ్యత రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, గొడౌన్‌లోని యూరియా నిల్వలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సాయికిరణ్,ప్రభుత్వ వైద్యాధికారి సృజన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠఏకాదశి వేడుకలు

నాగిరెడ్డిపేట్,డిసెంబర్30(ప్రజాజ్యోతి):

వైకుంఠ ఏకాదశి మహా పర్వదిన పురస్కరించుకొని మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో,తాండూర్ గ్రామంలోని త్రిలింగేశ్వరా ఆలయంలో వైకుంఠఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారికి పల్లకి సేవా నిర్వహించి ఉత్తర ద్వారా దర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు భారి సంఖ్యలో పాల్గొన్నారు.



# చైనా మాంజా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

**సీఐ రాజారెడ్డి**



**ఎల్లారెడ్డి డిసెంబర్ -30 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలో నిషేధించిన చైనా మాంజా (సింథటిక్, నైలాన్ దారం) విక్రయాలు, వినియోగంపై పోలీసులు నిఘా పెంచారని సీఐ ఎల్లారెడ్డి తెలిపారు. మంగళవారం షాప్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ..రాఖీ, సంక్రాంతి పండగల సందర్భంగా చైనా మాంజా ఎక్కడా విక్రయించకూడదని, గోడౌన్లు, మార్కెట్లపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ షాపులు అయినా చైనా మాంజా అమ్ముతున్నట్లు సమాచారం ఇస్తే విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారైన ఈ చైనా మాంజా వాడటం వల్ల పక్షులు, పశువులు, సాధారణ ప్రజలు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గాలిపటాలు ఎగరేసే సమయంలో అనేక పక్షులు తీవ్రంగా గాయపడిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా ఏడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బొజ్జ మహేష్ తదితరులు ఉన్నారు.

## అడవిలింగల్ గ్రామంలో పౌర హక్కులపై అవగాహన

**ఎల్లారెడ్డి, డిసెంబర్- 30 (ప్రజా జ్యోతి )**

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సతహసీల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. పౌర హక్కుల చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీలకు కల్పించిన హక్కుల వివరించారు ప్రతిపరుడు బాధ్యత రైతంగా ఉండాలని ప్రతి ఒక్కరికి గౌరవ బాధ్యతగా ఉంటూ మన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగలి సంతోష్ కుమార్, గిర్దవరి శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ వార్డెన్, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్, సామాజిక కార్యకర్త అబ్దుల్ రజాక్, ఉప సర్పంచ్ సాల్మన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తసంవత్సరం నూతన ఒరవడికి నాందికావాలి !

## డా.పోలం సైదులు

**రామారెడ్డి డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

డిసెంబర్ చివరివారం వచ్చిందంటేచాలు నగరాలు,పట్టణాలలో హొటల్స్,రెస్టారెంట్లు,పబ్బులు వేడుకలకోసం సర్వం సిద్ధంచేసుకునే పనిలో నిమగ్నమైపోతుంటాయి.వ్యాపారసంస్థలు,సంఘాలు,సమూహాలు కొత్తసంవత్సర క్యాలెండర్ తయారీలో నిమగ్నమైపోతారు.మహిళలోకం నూతనముగ్గులకై పరిశోధనలు గావిస్తుంటారు.యువత అంతా కార్యక్రమాలపై వివిధరకాల ప్రణాళికలు రచించుకునేపనిలో మునిగి పోతుంటారు.ప్రస్తుత సమాజంలో బాదేసిన,సంతోషంవేసిన పార్టీలు చేసుకోవడం సర్వసాధారణమైపోయింది.ఎప్పుడో ఒకసారి పండుగలకు,పబ్బాలకు జరుపుకునేటటువంటి వేడుకలు కాస్త నిత్యజీవితంలో భాగమై ఏదో ఒకసాకుతో ప్రతిరోజు జరుపుకునే స్థితిలోకి వెళుతున్నారు.అందులోభాగంగానే వేడుకలను జరుపుకునే కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి భారీపెట్టుబడులు పెడుతూ వ్యాపారం చేయడం ఒక్కెత్తైతే,దేశంలో,రాష్ట్రంలో మద్యం అమ్మకాల లెక్కలుసైతం సగటు మనిషిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తాయని చెప్పవచ్చు.ఇక్కడ ఆలోచించాల్సిన విషయమేమిటంటే మనదేశ సంస్కృతి,ఆచారాలకు విరుద్ధంగా పాశ్చాత్యీకరణ ఏమేర వ్యాప్తిచెందుతుందో అర్థంగాకమానదు.ఏదిఏమైనప్పటికీ ప్రస్తుత పరిణామాలదృష్ట్యా భిన్నమైన వాతావరణం నెలకొంది.కావున ఇలాంటి వేడుకలకు ఎంతదూరంగా ఉంటే అంత శుభపరిణామమని చెప్పకతప్పదు.ఇలాంటి పాశ్చాత్య దేశాలనుండి సంక్రమించిన వేడుకల వలన కేవలం యువత సరదాలకోసం,విందువినోదాలు నేపథ్యంలో మితిస్థిమితం లేకుండా తాగి తందనాలు ఆడటం,మత్తులో స్థిరత్వంకోల్పోయి ఏంచేస్తున్నారో తెలియకుండా,అచేతన స్థితిలోకి వెళ్లి తనప్రాణాలకే ముప్పును 'కొని'తెచ్చుకుని వారి తల్లిదండ్రులకు పుత్రశోకానికి గురిచేయడమనేది ప్రతిఏటా అక్కడక్కడ జగమెరిగిన విషయమే.ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతాయని తెలిసికూడా కార్యక్రమాలను నిర్వహిస్తూ,ఎందరికో హానికలి గిస్తూ,ఇతరులను సైతం తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. ప్రతిసంవత్సరం ప్రభుత్వాలు సైతం వైన్ షాపులకు,బార్స్,రెస్టారెంట్స్,పబ్బులకు అర్ధరాత్రి 12 దాటాక సైతం షరతులతో కూడిన అనుమతులివ్వడం జరుగుతూ వస్తుంది.కావున దానికితగినట్లుగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.తాగిన మత్తులో విచక్షణజ్ఞానాన్ని కోల్పోయి క్షణికావేశంలో చేసే సంఘటనలు ఎందరి జీవితాలనో అతలాకుతలం చేసిన సందర్భాలున్నాయి.కావున ఉడుకురక్తంతో ఊగిసలాడే యువత,క్షణంపాటు ఆలోచించి ఇలాంటి వేడుకలను ప్రతీకారాలకు వేదికగా మార్చకుండా జరుపుకుంటే మంచిది.కావున ఆ కోణంలో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.


సరదాగా స్నేహితులతో సంతోషంగా గడపాలని,ఇలాంటి వేడుకలలో ఆనందాన్ని పొందాలని ప్రతిఒక్కరికి ఉంటుంది.కానీ అనుకున్న పరిస్థితులు తారుమారవ్వడానికి కారణం కేవలం మద్యం,డ్రగ్స్ సేవించడమే.ఆతర్వాత చేసినతప్పులను సరిదిద్దుకోవడానికి జీవితాలు సరిపోవు.మద్యంమత్తులో ఎనలేని ధైర్యంవచ్చి ఎన్నో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడానికి దారితీస్తుంది.కావున యువత చాలాజాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ప్రత్యేకంగా ప్రేమవిషయం ఇలాంటి గొడవలకు కారణమవుతూ,గొడవలకు దిగి తమజీవితాలను సర్వనాశనం చేసుకోవడం జరుగుతుంది.ఇదేకాకుండా పలురకాల సమస్యలు గుర్తుకొచ్చి,ఆవేశాలకులోనై



తమజీవితాలతో పాటు కుటుంబసభ్యులను సైతం రోడ్డునపడేసిన సందర్భాలెన్నో ఉన్నాయన్న విషయం అందరికీ తెలిసిందే."చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఎలాంటి ప్రయోజనం చేకూరదు". ప్రభుత్వం సైతం డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం సేవించి వాహనం నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తూ,వివిధరకాల ఆంక్షలు విధిస్తూ హెచ్చరికలు జారీచేస్తుంది.అందుకే యువత జాగ్రత్తగా వ్యవరించాల్సినవసరం ఎంతైనా ఉన్నది.వీధులలో,జనసమూహాలలో పెద్దపెద్ద శబ్దాలనిచ్చే సౌండ్ బాక్స్ లనుపెట్టి డీజే పాటలతో డాన్సులుచేయడం,ఇరుగుపొరుగు వారికి ఆటంకం కలిగించడంఅనేది శుభపరిణామం అనిపించుకోదు.సంతోషకరమైన వేడుకలు జరుపుకోవడంలో తప్పులేదు.కానీ ప్రస్తుత పరిస్థితులకనుగునంగా నడుచుకుంటూ,ఏలాంటి చెడుపరిణామాలకు దారితీయకుండా జాగ్రత్త వ్యవహరిస్తూ,కుటుంబసభ్యులతో ఆనందంగా,ఉల్లాసంగా,ఉత్సాహంగా జరుపుకుంటూ అందరు సంతోషించవచ్చు.జీవితంలో మంచిపేరు,హొదా తెచ్చుకోవడానికి అహర్నిశలు కష్టపడుతూ ఎంతోకాలం వేచిచూడాలి.కానీ అదేపేరును క్షణికావేశంతో క్షణంలో పోగొట్టుకునే అవకాశాలుంటాయి.కావున జాగ్రత్త పాటిస్తూ గతసంవత్సరంలో విజయాలను,పరాజయాలను విశ్లేషించుకుని తగినవిధంగా మార్పులు,చేర్పులు చేసుకుంటూ నూతన సంవత్సరంలోకి నూతనంగా సరికొత్త లక్ష్యాలను ఏర్పరుచుకుని,వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తూ,వాటి అమలుకు ప్రణాళికలు రూపొందించుకోని నూతనకార్యాలు ప్రారంభిస్తూ,శాశ్వితంగా గుర్తుండటానికి ఒక నిర్దేశితకాలంగా ఉపయోగించుకుంటూ విజయంవైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. సమాజంలో బాధ్యతయుతంగా నడుచుకోవడానికి సరికొత్త నిర్ణయాలు తీసుకోని పలువురికి ఆదర్శంగా నిలవాలి.అలాగే ఎప్పటికప్పుడు ప్రభుత్వాల పాలనాతీరును అంచనావేస్తూ సమాజానికనుగుణంగా ప్రతిస్పందిస్తూ పౌరవిధిని నిర్వహించడానికి పూనుకోవాలి.అందులోభాగంగానే ప్లాస్టిక్ రహిత సమాజనిర్మాణంలో పాల్గొంటూ,పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో తనవంతుబాధ్యతను నిర్వర్తిస్తూ,అవినీతిరహిత సమాజం ఏర్పాటుకై తనవంతు కర్తవ్యాన్ని నిర్వహించుటకు ఇలాంటి వేదికలనుపయోగించుకోవడానికి పూనుకోవాలని ఆశిద్దాం.

## గాంధారిలో వైభవంగా వైకుంఠ ఏకాదశి పోటెత్తిన భక్తజనం

**గాంధారి, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)**




ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గాంధారి మండల కేంద్రంలోని రుక్మిణీ విఠలేశ్వర ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.ఆధ్యాత్మిక వాతా వరణంలో దర్శనాలుశ్రీరాముల వారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసరాలు 'గోవింద' నామస్మరణతో మారుమో గుతున్నాయి. కేవలం స్థానికులే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.ముక్కోటి ఏకాదశి వేళ స్వామివారిని వైకుంఠ ద్వారం గుండా దర్శించుకుంటే పుణ్యం లభిస్తుందనే నమ్మకంతో భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## బోర్గంలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి.

**రెంజల్, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో సర్పంచ్ జ్యోతి కార్తీక్ ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి కార్తీక్ మాట్లాడుతూ గ్రామంలో గల మొత్తం 41 పశువులకు గర్భకోశ చికిత్సలు 43, పశువులకు సాధారణ చికిత్సలు 38 లేక దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి విట్టల్,జూనియర్ పశువైద్యాధికారి నగరత్నం, గంగరాజు, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన సందర్శనకు వెళ్లిన డిగ్రీ కళాశాల విద్యార్థులు





**ఎల్లారెడ్డి డిసెంబర్ -30 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ , బోటనీ విభాగము బీఎస్సీ, ఎంపీసీ బిజెడ్ సి విద్యార్థిని విద్యార్థులు కలిసి మంగళవారం విజ్ఞాన సందర్శనకు వెళ్లడం జరిగిందని అధ్యాపకులు తెలిపారు. విజ్ఞాన సందర్శనలో భాగంగా పోచారం సాక్షువరి, హర్షసాయి నర్సరీ లక్ష్మాపూర్ సందర్శించి, వివిధ రకాల మొక్కలను వాటిని సాగు చేసే విధానము, అంటు కట్టే విధానం,కంపోస్ట్ తయారీ గ్రీన్ హౌసెస్ గురించి తెలుసుకోవడం జరిగింది. విజ్ఞాన సందర్శనలో భాగంగా కెమిస్ట్రీ సంబంధించిన బయోడిగ్రేడల్ కవర్లు తయారు చేసే ఎస్ఆర్కె ఎంటర్ప్రైజెస్, రామయంపేట్ సందర్శించి బయోడిక్రిటెల్ కవర్లు వాడటం వల్ల వాతావరణ కాలుష్యం కాకుండా ఉండొచ్చని, బయోడిక్రెడిల్ కవర్స్ తయారు చేసే విధానంలో క్లుప్తంగా తెలుసుకున్నారు. అంతేకాకుండా బయోడేక్రిడిల్ కవర్ ప్లాస్టిక్ కవర్స్ తేడాను అక్కడి సూపర్వైజర్ వివరించడం జరిగింది. ఈ విజ్ఞాన సందర్శనలో సైన్సు విభాగాధిపతి డాక్టర్ బి అరుణ్ కుమార్, బోటనీ అధ్యాపకురాలు డాక్టర్ ఎస్. గోదావరి, కెమిస్ట్రీలు అధ్యాపకులు వి శశిధర్, వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎస్ చంద్రకాంత్ సైన్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సన్మానం



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 30 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గౌడ సంఘం, మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ తో పాటు వార్డు సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.
గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ వీడీసీ అధ్యక్షుడు శ్రీనివాస్, కిషోర్ గౌడ్, ఆకుల చందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, ఆకుల జగన్, చంద్రం గౌడ్, ఆకుల రమేష్ , రాజా గంగారం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సౌహార్దంగా కొనసాగింది. ప్రజాప్రతినిధుల సన్మానం గ్రామంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.

## సీఎంఆర్ చెక్కుల పంపిణి



**ఇందల్వాయి, డిసెంబర్ 30,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి నుండి వచ్చిన డబ్బులు బాధిత కుటుంబాలకు ఎంతగానో భరోసానిస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దామ సుమన్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన 5 గురు సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నె రాజేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండ్ల రాజు, సురేందర్, శ్రీనివాస్, కుమార స్వామి, ప్రశాంత్, భూపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం





**ఇందల్వాయి, డిసెంబర్ 30,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్ లకు హైదరాబాదులోని రవీంద్ర భారతి లో నిర్వహించిన ముదిరాజ్ సర్పంచ్ ల సన్మాన సభకు మండల కేంద్రంలోని గౌరారం గ్రామానికి చెందిన గజ్జెల హేమలత,ఇమ్మడి గోపి, ఇందల్వాయి గ్రామానికి చెందిన లోకాని గంగామణి, గంగారాం, ఆన్సన్ పల్లి గ్రామానికి చెందిన తూర్పు మౌనిక, నిఖిల్, చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన అరేటి రఘు, మరియు వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లను, రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ ముదిరాజ్ సర్పంచ్లను ముదిరాజ్ కార్పొరేషన్, సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎంపీ ఈటెల రాజేందర్ ముదిరాజ్,మాజీ రాజ్య సభ సభ్యుడు బండ ప్రకాష్ ముదిరాజ్,మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జగన్మోహన్ ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్, 33 జిల్లాల ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు ఈ సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ముదిరాజ్ సర్పంచ్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ లు అన్ని విధాలుగా రాజకీయంగా ఎదుగాలని అన్నారు. ముదిరాజ్ లు తలుచుకుంటే తెలంగాణ సంగటితం చేసే సత్తా ముదిరాజ్ ల కు ఉందని అన్నారు. రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో ముదిరాజ్ లు సత్తా చాటాలని అన్నారు.కార్యక్రమంలో వివిధ మండల ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కుల పంపిణి



**ఇందల్వాయి, డిసెంబర్ 30,( ప్రజా జ్యోతి న్యూస్):**
నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి నుండి వచ్చిన డబ్బులు ఎంతగానో భరోసానిస్తుందని గౌరారం సర్పంచ్ ఇమ్మడి గోపి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గౌరారం గ్రామానికి చెందిన సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, పాల్గొన్నారు.

## న్యాయం కోరిన వారిపైనే కేసులా?

## న్యావనంది ఘటనపై ఆవేదన

**నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో 2020లో వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లిన మహిళ పుల్రె మమతపై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఇప్పటివరకు నిందితులను పట్టుకోకపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తోందని గ్రామస్థులు ఆరోపించారు.
మమత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సంఘీభావం ప్రకటించిన వీడీసీ సభ్యుడు సహా 24 మందిపై ఐదేళ్ల తర్వాత అక్రమంగా కేసులు నమోదు చేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు. న్యాయం కోరుతూ ధర్నా చేసిన అమాయకులపైనే కేసులు పెట్టడం శోచనీయమని, అయితే ఇన్నేళ్లు గడిచినా అసలు నిందితులను మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారని విమర్శించారు. ఈ కేసులో పోలీసులు పెద్ద హడావుడి చేసినప్పటికీ, "కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయిన" పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ ఘటనపై అప్పట్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం నిందితులను శిక్షించాలని డిమాండ్ చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని ప్రశ్నించారు.
ఇప్పటికైనా మమతను హత్య చేసిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని, అలాగే న్యాయం కోరిన వారిపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా కేసులు నమోదైన వారి పేర్లను వెల్లడించారు. పి. రామకృష్ణ, నక్క రాజేశ్వర్, మామిడి కింది మహిపాల్, ఆర్. రమేష్, ఏ. రాజేశ్వర్ రెడ్డి, బోయిడి ప్రకాష్, మహిపాల్ యాదవ్, రతీష్, నక్క రాజేందర్, రమేష్, దేగాం సాగర్ తదితరులు మొత్తం 24 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**కేసులపై ఎస్సై జె. రామకృష్ణ వివరణ**
ఈ విషయమై సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ స్పందిస్తూ, పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి విధులకు ఆటంకం కలిగించినందున చట్టప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఉచిత నట్టల నివారణ కార్యక్రమం.

**బోధన్ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశు వైద్యాధికారి ప్రమోద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న సుమారు 2,000 గొర్రెలు, 600 మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుంచనకోట అనురాధ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పశుపోషకులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రతి పశుపోషకుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశు వైద్యాధికారి ప్రమోద్ మాట్లాడుతూ, నట్టల వల్ల పశువులకు కలిగే నష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య సేవలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గ్రామ పశుపోషకులు అప్రమత్తంగా ఉండి, శాఖ అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంరక్షణ శాఖ సిబ్బంది, గ్రామ పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యూరియా పంపిణీపై అవగాహన సదస్సు.

బోధన్ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)

యూరియా పంపిణీని సక్రమంగా నిర్వహించాలనే లక్ష్యంతో బోధన్ రైతు వేదికలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ శ్రీ అనుపాల రవీందర్, మండల వ్యవసాయ అధికారి (%హీూూ%) సంతోష్ పాల్గొన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ విస్తరణ అధికారులు (%ూజూూ%లు), బోధన్ మండలానికి చెందిన 11 సహకార సంఘాల సెక్రటరీలు, సేల్స్‌మెన్‌లు పాల్గొన్నారు. బోధన్, పెంటకలన్, పెంటకుర్దు, మినార్‌పల్లి, అందాపూర్, జాడి జమాల్‌పూర్, హుంస, సాలూర, కల్దుర్కి, సాలంపాడ్, సంఘం గ్రామాలకు చెందిన సహకార సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం యూరియా అమ్మకంలో పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ప్రతి యూరియా సేల్ పాయింట్ వద్ద రైతులకు సౌకర్యంగా టెంట్ ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. యూరియా కొనుగోలు చేసే ప్రతి రైతు నుండి పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. అలాగే సేల్ పాయింట్‌లో యూరియా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ తక్కువగా ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి ఇండెంట్ పెట్టి సరఫరా తెప్పించుకోవాలని సూచించారు. యూరియా విక్రయానికి నిర్ణయించిన సమయాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సు ద్వారా యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, రైతులకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయవచ్చని అధికారులు తెలిపారు.





## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా పోటెత్తిన భక్తులు..



ఆర్మూర్, డిసెంబర్ 30:

ఆర్మూర్ పట్టణంతోపాటు గ్రామాలలో గల వెంకటేశ్వర స్వామి, నరసింహ స్వామి, శ్రీ రామ, సత్యనారాయణ స్వామి ఆలయాలు మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో గల కుక్కల గట్ట వద్ద గల లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు తరలివచ్చి ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శనం చేసుకున్నారు. పట్టణంలోని జెండా గల్లి లో ఉన్న అతి పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వరుస క్రమంలో నిలబడి ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకున్నారు. మామిడిపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, పెరికిట్ లోని విశాఖ కాలనీలో గల రమా సత్యనారాయణ స్వామి ఆలయం, ఇస్సాపల్లి లోని వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శనం చేసుకొని భక్తులు పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి ఆలయాలలో పూజలు చేయడంతో భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. అన్ని ఆలయాలలో ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన క్యూలైన్ లలో నిలబడి వరుస క్రమంలో వెళ్లి భక్తులు దేవదేవుని దర్శనం చేసుకున్నారు.



# మంగళ్ పహాడ్ గ్రామంలో వీధి కుక్కల ఉగ్రరూపం.

గొర్రెలపై దాడి - ప్రజల్లో పెరుగుతున్న భయాందోళన.

బోధన్ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగళ్ పహాడ్ గ్రామ శివారులో వీధి కుక్కల బెడద తీవ్ర స్థాయికి చేరుకుంది. గ్రామ శివారులో నిర్బంధం లేకుండా తిరుగుతున్న వీధి కుక్కల గుంపు గొర్రెల మందపై దాడి చేసి రెండు గొర్రెలను పొట్టనపెట్టుకుంది. ఈ ఘటనతో గొర్రెల కాపరులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామానికి చెందిన సిరిగిరి రమేష్‌కు చెందిన గొర్రెల మందపై ఈ దాడి జరగడం గ్రామంలో కలకలం రేపింది. పశువులే కాదు, ప్రజల ప్రాణాలకూ ముప్పు పొంచి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గ్రామంలో చిన్న పిల్లలపై కూడా వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని, రోజురోజుకూ కుక్క కాటు ఘటనలు పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పిల్లలను బయటకు పంపాలంటే భయపడే పరిస్థితి నెలకొనడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కల నియంత్రణ విషయంలో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వెంటనే చర్యలు చేపట్టాలని, వీధి



కుక్కల బెడద నుంచి ప్రజలను, పశువులను కాపాడేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే గ్రామంలో తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# వైకుంఠ ఏకాదశికి కిటకిటలాడిన ఆలయాలు.

## ఉత్తర ద్వార దర్శనాలతో భక్తుల సందడి.

బోధన్ డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)

బోధన్, సాలూరా, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల పరిధిలోని ఆలయాలు వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయా ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఉత్తర ద్వార దర్శనాలు ఏర్పాటు చేయడంతో భక్తులు ఆనందోత్సాహాలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



ఆలయ కమిటీ సభ్యులు, వాలంటీర్లు ముందస్తు ఏర్పాట్లు చేశారు. క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లతో పాటు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం పలు ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల భక్తి, సేవా భావంతో ఆలయ ప్రాంగణాలు పునీతమయ్యాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆయా మండలాల్లోని ఆలయాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడి, భక్తులకు మధురానుభూతిని అందించాయి.

